సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,2 డిసెంబర్ 2024 8 పేజీలు

# ఎంఏ ఎకనామిక్స్‌లో బంగారు పతకం సాధించిన సరస్వతి ప్రవల్లిక






**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని కొమ్మర గ్రామానికి చెందిన సైదుల శ్రీనివాస రావు, ఇంద్ర కుమారి కుమార్తె సరస్వతీ ప్రవల్లిక తమిళనాడు రాష్ట్రం తిరువూరులోని సెంట్రల్ యూనివర్సిటీలో బంగారు పతకం సాధించింది. స్నాతకోత్సవం యూనివర్సిటీ ఛాన్సలర్ జి.పద్మ బంగారు పతకాన్ని, ఎంఏ ఎకనామిక్స్ పట్టాను పొందడం జరిగింది. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి బంగారు పతకం సాధించిన సరస్వతి ప్రవల్లికను జంగంసుధీర్, మానుకొండ మంగరాజు, గ్రామ పెద్దలు, అభినందనలు తెలియజేశారు.

# నిరుద్యోగ యువతీ,యువకులు మంచి ఫలితాలు సాధించేలా కృషి

**ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డి.ఎస్.సి ఉచిత కోచింగ్**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహించబోయే డిఎస్. సి.పరీక్షలకు హాజరయ్యే పాలకొల్లు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగబోయే ఉచితకోచింగ్ ఇచ్చి నిరుద్యోగ యువతీ,యువకులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేద్దామని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు .ఆయన ఏఎంసీ సమావేశపు హాలులో కోచింగ్ ఇచ్చే ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముందుగా సేవాభావంతో వివిధ సబ్జెక్టుల్లో బోధన చేసే ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పలువురు ఉపాధ్యాయులు ఇచ్చిన మంచి సూచనలతో నిరుద్యోగ యువకులకు మేలు జరిగేలా త్వరలో కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిద్దామని చెప్పారు. ధర్మారావు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.డి.ఎస్.సి కోచింగ్ కార్యక్రమాన్ని కూడా జరపాలనికొందరు నిరుద్యోగులు వచ్చి కోరి నందున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం నుంచి 200 మంది వరకు ఉంటారని భావించిన దాదాపు 800. వరకు దరఖాస్తులు వచ్చాయని ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.కోచింగ్‌లో బోధనకు సంబంధించి మంచిఫలితాలు సాధిస్తున్న అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణాను స్వయంగావెళ్లి కలిసి తమకు సహాయ సహకారాలు అందించాలని కొరగాసానుకూలంగా స్పందించార న్నారు. ప్రతివారం వచ్చి బోధనా పర్యవేక్షణతో పాటు అవసరమైన సహకారాన్ని, స్టడీ మెటీరియల్ వంటివి అందిస్తానని చెప్పారు అన్నారు. తాను ఎమ్మెల్యే అవ్వకముందు నుంచే ధర్మారావు ఫౌండేషన్ ద్వారా చేసే అనేక సేవాకార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని ఈకోచింగ్ అదేవిధంగా జరిగేలా ఉపాధ్యాయులంతా సహకరించాలని మంత్రి రామానాయుడు కోరారు.





# భూపతిరాజు సూర్యనారాయణ రాజు పేరిట ట్రస్ట్

**- కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ప్రకటన**

**భీమవరం,మేజర్‌న్యూస్:** తన తండ్రి భూపతిరాజు సూర్యనారాయణ రాజు స్మారకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ఉక్కు,భారీపరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రకటించారు. ఈ ట్రస్ట్‌ద్వారా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. తండ్రి స్మారక సభలో ఆయన మాట్లాడుతూ,"పార్లమెంటుసభ్యుడిగావచ్చే బెనిఫిట్లను పూర్తిగా ఈట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలకు వినియోగిస్తాను" అని తెలిపారు. తన తండ్రి లాంటి తండ్రి చాలా కొద్దిమందికే ఉంటారని,తండ్రి ప్రోత్సాహంతోనే బీజేపీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమై, ఈ స్థాయికి చేరుకున్నానని, తమకుటుంబంస్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం కావడం గర్వకారణమని చెప్పారు. తండ్రి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భావోద్వేగానికి లోనయ్యారు.తాను నరసాపురం పార్లమెంట్ పరిధిలో ప్రజల సేవ కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రతిఅసెంబ్లీ నియోజక వర్గానికి ఒక రోజు సమయం కేటాయించి, కార్య కర్తలు గర్వపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే, కూటమి పార్టీలతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి అసెంబ్లీనియోజకవర్గంలో దయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధులు సమకూర్చినట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.

కాగా గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి వర్మను పరా మర్శించారు.ఆయన తండ్రి సంస్మరణ కార్యక్రమంలో పెమ్మసాని పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే విగ్రహాలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలి..

**- 10 విగ్రహాలను అందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** భావితరాలలో మన మహనీయుల చరిత్ర తెలియజెప్పాలంటే ముఖ్యం గా ప్రతిపాఠశాలలో విగ్రహాలు నెలకొల్పాలని, మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలేలు శతాబ్దాల క్రితమే విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు చేశారని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణం రాజు అన్నారు. 19జ్యోతిరావు పూలే విగ్రహా లను ఎమ్మెల్యే రాఘురామకృష్ణంరాజు సంఘ సేవకులు రంగసాయికి ఎమ్మెల్యే క్యాంప్

తరువాయి 2లో..

# జనాభాకు అనుగుణంగా న్యాయమూర్తుల సంఖ్య పెరగాలి

**- 'కొమాండూరి' చిత్రపట ఆవిష్కరణలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చలమేశ్వర్**







**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల సంఖ్య పెరగాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌అన్నారు. నరసాపురం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో దివంగత న్యాయవాది కొమాండూరి శ్రీనివాస్‌చిత్రపటఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చలమేశ్వర్ మాట్లాడుతూ తాను న్యాయవాద వృత్తిని చేపట్టిన తొలిరోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లా కేంద్ర న్యాయస్థానాల్లో ఉద్దండులైన న్యాయవాదులు తమ వాదనా పటిమతో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసారని గుర్తుచేసారు.న్యాయస్థానాల్లో క్రిమినల్ అప్పీళ్ళు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండాల్సిన అవసరం లేదన్నారు.ఈ కేసులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండటానికి అందరూ కారకులేనని ఆయన వివరించారు.అంతేకాకుండా సివిల్ తగాదా లలో పోలీసు జోక్యం పెరగడాన్ని కూడా చూస్తున్నా మని వీటివల్ల సమస్యలు జటిలమవుతున్న ఉదంతాలను ఆయన తెలిపారు. కొమాండూరి శ్రీనివాస్ వంటి న్యాయవాదులు చేసిన

తరువాయి 2లో..



# మెట్ట ప్రాంతాన్ని కమ్మేసిన తుపాన్

**-బెంబేలెత్తున్న పొగాకు, వరి పంటల రైతులు**

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** ఫెయింజల్ తుపాను ప్రభావం ఆదివారం ఉదయం నుంచి జిల్లాలోని మెట్ట ప్రాంతంలో కనిపించింది.ఉదయంనుంచి మేఘావృత మైన ఆకాశం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఒక్కసారిగా కారు మేఘాలు కమ్మి, చీకట్లు కమ్ముకున్నాయి.వర్షపు జల్లులు, చలిగాలులు ముసురుకున్నాయి. ఈవాతా వరణాన్ని గమనించిన పొగాకు

తరువాయి 2లో..

# కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి చెల్లించాలి






**దెందులూరు, మేజర్ న్యూస్:** దెందులూరు మండలం సానిగూడెం గ్రామం కూరంశెట్టి ధనుంజయ వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏపీ ఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమా వేశం లో జిల్లా కార్యదర్శి నెరుసు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్. జేఏసీ నాయకులు ఆర్ఎస్ హరనాథ్,అన్ని తాలూకా అధ్యక్ష , కార్యదర్శులు,జిల్లా కార్యవర్గ సభ్యులు. వారి కుటుంబ సభ్యులతో పాల్గొని వన సమారాధన జరిపారు. సమవేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని తాలూకాలలో ఉద్యోగులు, గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సభ్యత్వం పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగు లను అన్ని విధాలా మోసం చేసి , ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వకుండా, పెండింగ్‌లో పెట్టి సుమారు 21 వేల కోట్ల రూపాయలను ఉద్యోగ, ఉపాధ్యాయలకు,పెన్షనర్లకు బాకి పడిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పై భారం మోపిందని అన్నారు. నూతనం గా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు ఉద్యోగ వర్గం పెట్టుకుందని, కనుక వెంటనే మధ్యంతర భృతి విడుదల చేయాలని,12వ పి ఆర్ సి కమిషనర్‌ను నియమించి త్వరితగిన పీఆర్సీ ఇవ్వాలని కోరారు. డిఏ బకాయిలు, జీపీఎఫ్,ఏపీజీఎల్ఐ లోన్ అమౌంట్స్,మెడికల్ బిల్స్ ను,సరెండర్ లీవ్స్ ఎన్క్యాష్మెంట్ ఈ ఆర్థిక సంవత్సరం లోపు క్లియర్ చేయాలనిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యదర్శి రామారావు మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్మెంట్స్‌లో పనిచేస్తున్న ఏఎన్ ఎంలకు ద్వంద్వ పరిపాలన వుందని, అలాగే అనేక యాప్స్ వుండటం వలన వారి పని ఒత్తడిలో ఉంటున్నారని తెలిపారువారికి పని భారం తగ్గించాలని కోరారు. అనంతరం జిల్లాలో ఖాళీలు వున్న కార్యవర్గ సభ్యులను కో ఆప్షన్ ద్వారా ఎన్నుకొన్నారు. కో–ఆప్షన్ని జరపడానికి పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి అడపా రంజిత్ కుమార్ నాయుడు పర్యవేక్షణలో జరిగాయి. ఎన్నికైన వారిలో నోరి శ్రీనివాస్ జిల్లా సహాధ్యక్షుడు జలవనరుల శాఖ, కోశాధి కారిగా పమిడి ముక్కల శ్రీనివాస్,స్టేట్ టాక్స్ డిపార్టుమెంటు ఉపాధ్య క్షుడుగా కొడవటి సురేష్. మున్సిపల్ కార్పొరేషన్,సంయుక్త కార్యదర్శి గా మేరుగ ఫణి కుమార్,పశు సంవర్ధక శాఖ. ఉపాధ్యక్షురాలు వి. మల్లిక. స్త్రీ.. శిశు సంక్షేమ శాఖ జి.నాగమణి, సంయుక్త కార్యదర్శి గ్రామ వార్డు సచివాలయ డిపార్టుమెంటు నుంచి ఎన్నికయ్యారు. అనంతరం ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో ఆటల,పాటల పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బహుమతులు అందజేశారు.

## చికెన్ వ్యర్థాల వాహనం స్వాధీనం : కేసు నమోదు



**పెదపాడు,మేజర్ న్యూస్:** చేపల చెరువులకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,నూజివీడు డిఎస్పీ కెవివి ఎన్ వి ప్రసాద్ ఆదేశాలపై చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వారి ఆటలను కట్టిస్తున్న పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారదా సతీష్. ఆదివారం ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలిసి గుడిపాడులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎపి 39 యుఎ 4333 ఐషర్ ట్రక్కు లలో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేస్తున్నటు వంటి వాహనము అదుపులోనికి తీసుకుని డ్రైవర్,యజమాని,చేపల చెరువుల యజమానులపై చర్యలు ఎస్సై కట్టా శారదా సతీష్ తీసుకున్నారు. వాహన యజమానులు,డ్రైవర్ పై కేసులు నమోదు చేసి చికెన్ వ్యర్థాలను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేశారు.

ప్రజల ఆరోగ్యానికి వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్న చికెన్ వ్యర్థాల రవాణాను చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చికెన్ వ్యర్థాలను రవాణా చేస్తున్న వారి సమాచారాన్ని డయల్ 112కు గాని ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637కు సమాచారాన్ని అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలియ చేశారు.

## రైలు నుంచి జారి పడిన యువకుడిని కపాడిన ఫైర్ సిబ్బంది




**ఏలూరు,మేజర్‌న్యూస్:** కొత్త బస్టాండ్ సమీపంలో తమ్మిలేరు అండర్ రైల్వేబ్రిడ్జి దగ్గర వెళ్తున్న రైలులో నుంచి జారి కింద పడిన యువకుడు. తమ్మిలేరులో జారీ పడిపోయిన వ్యక్తి అరుపులు కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఫైర్ సిబ్బందికి కాల్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చారు. ఎడిఎఫ్ రామకృష్ణ ఆధ్వర్యంలో 3 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగించి ఆ వ్యక్తిని కాపాడారు.

కాలుకు గాయాలవటంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గంధం నారాయణ రావుకు ఏపీ ఎస్టీఏ మద్దతు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేయుచున్న గంధం నారాయణరావుకి సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నట్లు స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినాన చందనరావు వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కా వెంకటేశ్వర రావు అసోసియేట్ ప్రెసిడెంట్ జి.జె.ఎ.స్టీవెన్ ఒక ప్రకటనలో తెలిపారు.

34 సంవత్స రాల పాటు ప్రభుత్వ కళాశాల అధ్యాపకునిగా,ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి, పదవీ విరమణ అనంతరం కూడా విద్యాసేవ చేస్తున్న నారాయణ రావు సేవలను దృష్టిలో పెట్టు కొని,ఇటువంటి వ్యక్తి పెద్దల సభకు వెళితే విద్యారంగ అభివృద్ధికి తోడ్పడుతారని భావించి మద్ధతిస్తున్నట్లు తెలిపారు.

## జ్యోతిరావు పూలే విగ్రహాలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలి..

మొదటిపేజి తరువాయి

కార్యాలయంలో అందించారు. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విగ్రహాలు ప్రతిపాఠశాలలో ఏర్పాటు చేయడానికి విగ్రహాలు తయారు చేయించామని, ఈ విగ్రహ ప్రతిష్టలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ19విగ్రహాలు మాకు అందించారని, ప్రస్తుతం పెదకాపవరం, జక్కరం,పాలకోడేరు పాఠశాలలో త్వరలోనే జ్యోతిరావుపూలే విగ్రహాలను ఆవిష్కరిస్తామని,ఇదిభావి తరాలకు ఎంతో స్ఫూర్తిని ఎమ్మెల్యే రాఘురామ కృష్ణంరాజు అభినందలు తెలిపారు. అనంతరం డిప్యూటీస్పీకర్‌గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ వేగేశ్న చైర్మన్ కనకరాజు సూరి, కొత్తపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గంధం నారాయణ రావు గెలిపించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యారంగ సమస్యలను, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలను పరిష్కరించే సత్తా కలిగిన ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గంధం నారాయణ రావుకు ఉందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. సౌమ్యుడు, మంచి వ్యక్తి ప్రభుత్వ స్కూళ్లలో,ప్రభుత్వ కాలేజీలలో పనిచేస్తున్న సందర్భంలో గంధం నారాయణ రావు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలలో పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారా నికి క్రియాశీలంగా పనిచేసిన నాయ కుడని వారు పేర్కొన్నా రు. గంధం నారాయణరావుకు బ్యాలెట్‌లో ఒకటో స్థానంలో మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం ఎఐటియుసి నాయకులు ఏలూరులో అధ్యాపకుల, ఉపాధ్యాయుల గృహలకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలతో పాటు ప్రజా సమస్యలను కూడా శాసనమండలిలో మాట్లాడగలిగే అవగాహన కలిగిన అభ్యర్థి గంధం నారాయణరావు అని ఏ ఐ టి యు సి నాయకులు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు వివరించారు.

## జనాభాకు అనుగుణంగా న్యాయమూర్తుల సంఖ్య పెరగాలి

మొదటిపేజి తరువాయి

మంచి పనులను అనుసరించడమే ఆయనకు అర్పించే నివాళి అని చలమేశ్వర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, పశ్చిమగోదావరి జిల్లాపరిపాలనాన్యాయమూర్తి కె.సురేష్ రెడ్డి మాట్లాడుతూ కొమాండూరి శ్రీనివాస్‌ని ఆదర్శంగా తీసుకుని న్యాయవాద వృత్తిలో రాణించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయి మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదుల చిత్ర పటాలను ఆవిష్కరించడంవల్ల భావితరాలవారికి ఉత్తేజంకలుగుతుందన్నారు. సీనియర్ న్యాయవాదులు ఓపిక ఉన్నంతవరకూన్యాయస్థానాల్లో కూర్చోవాలని అలాచేస్తే న్యాయవాదుల సంఘాలు క్రమశిక్షణతో ఉంటాయన్నారు. ఈ సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు కె.చిదంబరం, సీనియర్ న్యాయవాదులు జి.వి.కె.రామారావు,వడ్డి రామానుజ రావు, కానూరి స్వామి నాయుడు, ఎం.వి.వి.ఎస్. రమణ, పోలిశెట్టి నారాయణ స్వామి(బాబ్జీ,), పోలిశెట్టి రఘురామారావు, వంగల వెంకటా చార్యులు, పాలంకి రామ్మోహన్, మేడపాటి గంగాధర రెడ్డి, పోలిశెట్టి సూరిబాబు తదితరులు మాట్లాడారు. తొలుత కొమాండూరి శ్రీనివాస్ జీవిత విశేషాలతో కూడిన కరదీపికను జస్టిస్ కె.సురేష్ రెడ్డి,చిత్రపటాన్ని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సభా కార్యక్రమానికి న్యాయవాదుల సంఘం అద్యక్షులు చేగొండి శ్రీ రంగ మోహన బాలాజీ అద్యక్షత వహించారు. తొలుత వక్తలను న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి రంపా పుల్లాజీ వేదిక పైకి ఆహ్వానించగా ఉపాధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి రమేష్ వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు న్యాయమూర్తి పి.విజయదుర్గ,సీనియర్ సివిల్ జడ్జి కె.గంగరాజు,జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.శ్రీనివాస్ పలువురు న్యాయవాదులు, కొమాండూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కోర్టు హాల్లో జిరాక్స్ సెంటర్‌ను జస్టిస్ కె సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది గోడ రాజబాబు,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి రంపా పుల్లాజీ, కార్యదర్శి కురెళ్ళ సోమశేఖర్, గ్రంధాలయ కార్యదర్శి నారిన శ్రీనివాస్ రావు,క్రీడల కార్యదర్శి మేడిది శ్రీమంత్,కోశాధికారి పూరిళ్ళ శ్రీనివాస్, మహిళా ప్రతినిధి బి.ప్రగతి, కార్యవర్గ సభ్యులు అందే మణి,ఓసూరి జ్యోతి మాంగళ్య, కుంచే భవాని, తోట రాజ్య సూర్య లక్ష్మీ, కొప్పర్తి శిరీష సోడదాసి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంతాన్ని కమ్మేసిన తుపాన్

మొదటిపేజి తరువాయి

రైతులు,పొలాల్లో ధాన్యం రాశులు పోసి ఆరపెట్టుకుంటున్న వరి రైతులు బెంబేలెత్తి పోయారు. పొగాకు సాగుకు,పొగాకు బోర్డు అనుమతిం చిన విస్తీర్ణంలో దాదాపు 90శాతం భూముల్లో పొగాకు తోటల నాట్లు పూర్తయ్యాయి. ముదురుగా వేసిన తోటలు పెరిగి, పైపాటు (అంతరసేద్యం)దశలో ఉన్నాయి. ఈ పరిస్థితిలో తుపాను ప్రభావం తీవ్రమై వర్షాలు కురిస్తే పొగాకు నాట్లు అన్నీ తీవ్రంగా దెబ్బతింటాయని, దీంతో మొత్తం తోట మొత్తం దున్నివేసి,మళ్లీ పొగాకునాట్లు వేసుకునే పరిస్థితి ఏర్పడుతుందేమోనని రైతులు దిగాలు పడుతున్నారు. గతఏడాది ఇదేకాలంలో ఏర్పడిన తుపాను వల్ల రైతులుతోటలు దున్నివేశారు. అప్పట్లో మరలా రెండోసారి నాట్లు వేయడానికి ఒకొక్క పొగాకు నారు మొక్క రూ.5ల(ఎకరానికి 6వేల మొక్కలు వంతున ఎకరానికి రూ.30వేలు)వంతున కొనుగోలుచేసి రెండో సారి నాట్లు వేశారు. ప్రస్తుతం ఈ తుపాను తీవ్రమై, మెట్ట ప్రాంతంలో కూడా అధిక వర్షాలు కురిస్తే, గత ఏడాది నాటి పరిస్థితులు,ంతులకు ఆర్థిక భారం ఏర్పడుతుందేమోనని రైతులు కలవరం చెందుతున్నారు. ఇదిలా ఉండగా, వందల ఎకరాల్లో వరిచేలు యంత్రాలతో కోయించి, ధాన్యాన్ని రాశులుగా పోసి ఆరబెడుతున్నారు. ఈ తుపాను ప్రభావంతో వర్షాలు కురిస్తే ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవటం కష్టమౌతుందని, తీవ్ర నష్టాల బారిన పడతామని ధాన్యం రైతులు గగ్గోలు చెందుతున్నారు. ఆదివార మధ్యాహ్నం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ ఈ ప్రాంతంలో ఈదురుగాలులు వీస్తూ, వర్షపు జల్లులు కురుస్తున్నాయి. తీవ్రమైన చలిగాలి వీస్తుంది.

# గ్యాస్ స్టవ్‌తో పాటు రెగ్యులేటర్ దగ్గర కూడా గ్యాస్ కట్టాలి





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇంట్లో వంట పూర్తి అవ్వగానే చాలామంది వంట గ్యాస్ స్టవ్ దగ్గర ఆఫ్ చేస్తుంటారు కానీ రెగ్యులేటర్ దగ్గర కూడా ఆఫ్ చేయాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మన వంటగది-మన బాధ్యత 'అనే కార్యక్రమం అభినందనీయమని ఏలూరు డిప్యూటీ తహసిల్దార్ గాయత్రి అన్నారు. భారత ప్రభుత్వ పెట్రోలియం మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు, జిల్లా సేల్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ప్రాంతంలో మన వంటగది -మన బాధ్యత అనే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ తహసిల్దార్ గాయత్రి మాట్లాడుతూ పిల్లలను స్కూల్‌కి రెడీ చేస్తూ,వంట చేసే క్రమంలో, అదేవిధంగా ఆఫీస్‌కి త్వరగా వెళ్లాలని వెళ్లే క్రమంలో కంగారులో చాలా సందర్భాల్లో రెగ్యులేటర్ దగ్గర ఆఫ్ చేయకుండా ఉంటామని తెలిపారు. వంట గదిలో స్టవ్ మీద పాలు లేదా టీ పెట్టి, టీవీ ముందు కూర్చోవడం చాలా మంది చేస్తుంటారు, కానీ గ్యాస్‌ని దృష్టిలో పెట్టుకుని మెలకువగా, అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అంతా పూర్తి అవగానే గదిని శుభ్రపరచుకోవాలని అంటూ ఇంకా అనేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ మహేష్ కుమార్, ఏలూరు కు చెందిన గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, ఆఫీస్ స్టాఫ్, డెలివరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వంటలలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా గ్యాస్ట్రవులు, లెటర్లు డిప్యూటీ ఎమ్మార్వో ద్వారా అందజేశారు.

## మహిళలలో ఆర్థిక స్వావలంబన కోసం శిక్షణ తరగతులు



భీమడోలు,మేజర్ న్యూస్: మహిళలలో ఆర్థిక స్వావలంబన పెరగడానికి సత్య సాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు విజయవంతమవుతున్నాయని,ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు శశి శేఖర్ అన్నారు. భీమడోలు కేంద్రంగా శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో బ్యాంకర్ల గ్రామీణ,ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ, హైదరాబాదు (బ్రిడ్) కు చెందిన సహాయ డైరెక్టర్ జి రామారావు పర్యవేక్షణలో, శిక్షకురాలుగా వ్యవహరించిన అనూష సహాయ సహకారాలతో 37 రోజుల పాటు మహిళా యువతకు నిర్వహించిన మగ్గం,జిర్దోని వస్తువుల తయారీలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. 82 మంది మహిళా యువత శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వీరికి సర్టిఫికెట్లను అతిధులు అందజేశారు. ఈ సందర్భంగా సత్య సాయి సంస్థల రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం సమన్వయకర్త నాగ ప్రసాద్, స్థానిక ప్రతినిధి సత్య సాయి ప్రసంగించారు. కార్యక్రమంలో పాల్గొన్న భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి, పంచాయతీ కార్యదర్శి తనూజ, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు ప్రస్తుతం శిక్షణ పొందిన వారికి వారు సొంతంగా యూనిట్లు స్థాపించేందుకు రుణాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల ఏలూరు జిల్లా సమన్వయకర్త వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి : సిపిఎం

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని అప్పలరాజుగూడెం ఉపాధి కూలీలకు వెంటనే పనులు కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మడకం సుధారాణి డిమాండ్ చేశారు. మండలంలోని ఎఎస్ ఆర్ నగర్‌లో ఆదివారం సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ నాయకులు గూడెల్లి వెంకట్రావుతో కలసి విలేకరులతో మాట్లాడారు.

ఏడాదికి పైగా మండలంలోని అప్పలరాజుగూడెం ఉపాధి కూలీలకు అధికారులు పనులు కల్పించడం లేదన్నారు. పనులు కల్పించాలని పలుమార్లు కూలీలు అధికారులను అడిగినప్పటికీ పనులు చూపటానికి జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని అడిగిన వెంటనే పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా ఇదే తరహాలో పనులు లేక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి మండలంలో పని కావాల్సిన ఉపాధి కూలీలందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూలీలతో కలిసి ఆందోళను దిగుతామని హెచ్చరించారు. కూలీల పెండింగ్ వేతనాలు కూడా ఎప్పటికప్పుడు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మడకం కుమారి, అనుమోలు మురళి, పూసం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి రహిత సమాజాన్ని స్థాపిద్దాం : డాక్టర్ ప్రతాప్ కుమార్



పాలకొల్లు,మేజర్‌న్యూస్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సచివాలయం1 నందు డాక్టర్ అద్దాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి ఎయిడ్స్ వ్యాధి రహిత సమాజాన్ని స్థాపించాలని కోరారు.జిల్లా పారామెడికల్ అధికారి జక్కంపూడి రాంప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటూ వ్యాధి లాంటిదని. ఎయిడ్స్ వ్యాధి కలిగిన అపరిచిత వ్యక్తులతో సంభోగించడం ద్వారా వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందని. అలాగే హెచ్ఐవి క్రిములు కలిగినరక్త మార్పిడి. సూదులు సిరంజ్ లు ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యాధి సోకిన వ్యక్తులలో బరువు తగ్గుట. ఆకలి మందగించుట. పుండు పడితే తగ్గకపోవుట. విరేచనములు తరచుగా జరుగుట తగ్గకపోవుట తదితరు లక్షణములు ఉంటే వెంటనే హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని. వ్యాధి సోకిన వారికి ఏరియా హాస్పిటల్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ .నవ్య జీవన్ .ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. స్టాఫ్ నర్సులు సౌజన్య. ప్రియాంక.ల్యాబ్ టెక్నీషియన్లు సిహెచ్ ప్రసాద్.కెప్రసాద్. బి.లక్ష్మీ నారాయణ.హెల్త్‌అసిస్టెంట్లు. ఎం.ఎల్.హెచ్.పిలు. ఏఎన్ఎంలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యుల చర్యలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై జిల్లాలో ఏలూరు,నూజివీడు జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్‌లో అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీ నిర్వహించారు.మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా ఎస్సై క్రాంతిప్రియ,పోలీస్ సిబ్బంది జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లో పరిధిలో పబ్లిక్ ప్లేసులలో, రైల్వే స్టేషన్ లు బస్టాండ్లు తదితర ప్రదేశాలలో మహిళలపై ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా అభయ రక్షక మహిళ సిబ్బంది గస్తీ చర్యలు తీసుకున్నారు. మహిళలకు గాని ఎవరికి అయినా అత్యవసరమైనటవంటి పరిస్థితుల్లో వెను వెంటనే పోలీసు వారి సహాయం పొందాలంటే డయల్ 112 ఫోన్ చేసిన పది నిమిషాల వ్యవధిలో బాధితులకు రక్షణ కల్పించేలగా అభయ రక్షక మహిళా సిబ్బంది బాధితులకు సత్వర రక్షణను కలగ చేస్తారని మహిళా సిబ్బంది ప్రజలకు మహిళలకు బాలికలకు భరోసా కల్పించారు.

## ఐక్య యూత్ క్రిస్మస్‌లో ఆర్డీవో రాజుకు సత్కారం



**నరసాపురం,మేజర్ న్యూస్:** గత 22 ఏళ్లుగా నిర్వహిస్తున్న చలవపేట ఐక్య యూత్ క్రిస్మస్‌లో ఆర్డీవో దాసిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం రాత్రి జరిగినఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ డిసెంబర్ నెల ప్రారంభం రోజునే ఐక్య యూత్ క్రిస్టమస్ నిర్వహించటం శుభ పరిణామం అన్నారు. ఈ నెల అంతా ఏదో ఒకచోట క్రైస్తవులు క్రిస్టమస్ పండుగను నిర్వహిస్తూనే ఉంటారని ఆయన అన్నారు. ప్రపంచ మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు జన్మించినట్లు భావించి క్రైస్తవులంతా డిసెంబర్ నెలలను పవిత్రంగా భావిస్తారని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి కోసం ఏసుక్రీస్తు చేసిన బోధనలు శిరోధార్యముగా భావించాలని ఆర్డీవో రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, కేజీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నల్లం రాజు,గుర్రం సతీష్, రమణ, బెనర్జీ పాల్గొన్నారు.

## కోడి పందాలుపై దాడి నలుగురు అరెస్టు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని ఎం నాగులపల్లి గ్రామ శివారు పొలాల్లో కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం అందడంతో స్థానిక ఎస్సై సుధీర్ వారి సిబ్బందితో దాడి చేసి కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2840 స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# నిరంతర శ్రామికులు ఎమ్మెల్యే అంజిబాబు

**– ఎమ్మెల్యేను సత్కరించిన ప్రయివేట్ అండ్ ఆన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసే వ్యక్తికే సముచిత స్థానం రాష్ట్ర ప్రభుత్వం అందించిందని, ఎమ్మెల్యే అంజిబాబు ప్రజాసేవలో నిరంతర శ్రామికులని ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అండ్ ఆన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అక్కినేని కృష్ణకిషోర్, వైస్ ప్రెసిడెంట్ ఎంఎల్ఎస్ఎన్ రెడ్డి అన్నారు. భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అండ్ ఆన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (అపుస్మా) జిల్లా సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాలో విద్యారంగానికి సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబుకు శాలువా కప్పి చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు నరసింహరాజు, సెక్రటరీ వంశీ, కోశాధికారి ప్రకాష్, పాలకొల్లు జోన్ ప్రెసిడెంట్ షాజహాన్, జాన్ రాజశేఖర్,శశాంక్, రామకృష్ణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలి

**– జిల్లా అధ్యక్షులు జేఆర్ఎస్ఎన్ రాజు**




**నర్సాపురం,మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లుగా సచివాలయం ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికిపని ఒత్తిడి తగ్గించాలని, పదోన్నతులు కల్పించాలని, జాబ్‌చార్ట్ విడుదల చేయాలని సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జేఆర్ఎస్ఎన్ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వైఎన్ కళాశాలలో మండలసచివాలయ సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ మోహనరావులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఉద్యోగం ఒకటి, చేసే పని ఒకటిగా సచివాలయ ఉద్యోగులుఅన్ని పనులు చేయవలసి వస్తుందని, ఐదేళ్లు గడిచినప్పటికీ పదోన్నతులు కల్పించలేదనిఅన్నారు. క్యాజువల్ లీవ్‌కి కూడా ముగ్గురు అధికారుల అనుమతి తీసుకోవలసి వస్తుందని వారు వాపోయారు. ఇతరరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలెసచివాలయ ఉద్యోగులకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలనిప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులసంఘం మండలఅధ్యక్షురాలు టివివి. లక్ష్మీఅధ్యక్షత వహించారు. ఈ సభలో వెల్ఫేర్ అసిస్టెంట్ల జిల్లా కార్యదర్శి అళ్ల నరేష్ తదితరులు మాట్లాడారు.

# హిందువుల ఐక్యత వర్ధిల్లాలి

**– విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పిలుపు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** హిందువుల ఐక్యంగా ఉండి హిందుత్వాన్ని కాపాడుకున్నప్పుడే హిందువుల ఐక్యత వర్ధిల్లుతుందని విశ్వహిందూ పరిషత్ ప్రముఖ రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హిందూ శంఖారావం హిందూ సమావేశం హిందూ భక్తులతో నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలను ప్రభుత్వాలు నడపడం కాకుండా హిందూ సమాజానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. హిందూ ఆలయాలలో హిందూ భక్తులే పనిచేసేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు.

జనవరి 5వ తేదీన విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభకు వేలాదిగా మన ప్రాంతం నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి హిందూ భక్తుడు కనీసం పదిమంది హిందువులను ఐక్యం చేసి బహిరంగ సభకు తీసుకురావాలి అన్నారు. హిందువుల ఐక్యంగా ఉన్నప్పుడే తమను తామరక్షించుకోగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పసుపులేటి కృష్ణమోహన్, వేదుల జనార్ధన్ రావు, బొంతు నాగరాజు, చాట్రాతి ప్రసాద్ మండలంలోని హిందూ భక్తులు పలువురు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల ప్రజల్లో ఇంక అవగాహన పెరగాలి




**భీమడోలు,మేజర్ న్యూస్:** సామాజిక ఆరోగ్య కేంద్రం వేదికగా ఐసిటి సి కౌన్సిలర్ సింహాద్రి ఆధ్వర్యంలో భీమడోలులో ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రష్మీపాల్గొన్నారు. కాలేజీ బాలికల వసతి గృహం సంరక్షకురాలు సాయి గౌరీ ఆధ్వర్యంలో వసతి గృహానికి చెందిన బాలికలు కార్యక్రమ నిర్వహణకు తమవంతు సహకారాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంవద్ద డాక్టర్ రష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమ నినాదం నా ఆరోగ్యం నా హక్కు అంశం గురించి వివరించారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో ఇంక నూ అవగాహన పెరగవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎయిడ్స్ నిరోధానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వ పరంగా అందుతున్న వైద్య, ఇతర సౌకర్యాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ సింహాద్రి మాట్లాడుతూ, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇటీవల కాలంలో ఎయిడ్స్అవమానిత రోగులసంఖ్య పెరుగుతుందన్నారు. దీనికి ప్రధాన కారణంఎయిడ్స్ వల్ల కలిగే అనర్ధాల గురించి తెలియకపోవటం కారణంగా పేర్కొన్నారు. వీరందరికీ ఐసిటిసి పరంగా సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు,అధికారులు, ప్రముఖుల భాగస్వామ్యంతో భీమడోలు పురవీధుల్లో ర్యాలీకొనసాగింది. విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి చెందిన సీనియర్ స్టాఫ్ నర్స్ స్వర్ణ పాల్గొన్నారు.

## 7న పాఠశాలల్లో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశాలు

**– పూర్వ విద్యార్థులు,దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు పొల్గొనవచ్చు**




**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండలం లోని మొత్తం 39 ప్రాథమిక పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిలో ఆయా తరగతుల ఉపాధ్యాయులు,ఆ తరగతిలో చదువుచున్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సమావేశాలు ఈ నెల 7వ తేదీన వేడుకగా జరుగుతాయని కొయ్యలగూడెం మండల విద్యాధికారి సురేష్ తెలిపారు. ప్రతి తరగతిలోనూ ఆయా తరగతుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సంబంధిత తరగతి ఉపాధ్యాయులతో నిర్వహించే ఈ సమావేశంలో ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని,వారికీ ఆహ్వానం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సమావేశాలు ప్రతి తరగతి గదిలో విడివిడిగా జరుగుతున్న ఈ సమావేశాలతో ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణం కనువిందు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సమావేశాల వల్ల ఆయా పాఠశాలల్లో ఉన్న పరిస్థితులు, తమ పిల్లలు తరగతి గదుల్లో ఎలా చదువుకుంటున్నారే విషయాలపై పూర్తిగా అవగాహన ఏర్పడుతుందని ఉపాధ్యాయుల పనితీరు,భోదనా పరిస్థితులు కూడా వారికి అవగతమవుతాయని ఆయన అన్నారు. పాఠశాలల్లో పారిశుధ్య పరిస్థితులు, విద్యా భోదన తీరుతెన్నులు, ఉపాధ్యాయుల ప్రవర్తనలు కూడా తల్లిదండ్రులకు అవగతమౌతాయని ఆయన అన్నారు. అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఈ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలో ఉన్న 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కూడా ప్రతి తరగతిలో కూడా ఈ సమావేశాలు జరుగుతాయి.

## తగ్గిన వర్ష ప్రభావం

**- ధాన్యం ఎగుమతులు ప్రారంభించిన రైతులు**



భీమడోలు,మేజర్ న్యూస్: తుపాను ప్రభావంతో భీమడోలు మండలంలో గత రెండు రోజులుగా దఫదఫాలుగా కురుస్తున్న ఓమోస్తరు వర్షానికి పంటను కాపాడుకునేందుకు రైతులు అగచాట్లు పడుతున్నారు. ఆదివారం ఉదయం చిరుజల్లులు పడి ఆగిపోవడం ఊపిరిపీల్చుకున్న రైతన్నలు ధాన్యాన్ని మిల్లులకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. భీమడోలు మండలంలో 12,964 ఎకరాల్లో వరిని సాగు చేస్తున్న రైతులు ఇప్పటికే 70శాతం ధాన్యాన్ని మిల్లులకు తరలించారని వ్యవసాయ అధికారులు వెల్లడించారు.

## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి గోపాల కృష్ణారావు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు హైకోర్టు జడ్జి గోపాల కృష్ణారావు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శనం చేసుకుని ఉన్నారు. ఆలయ మర్యాదలతో కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు దగ్గరుండి ప్రత్యేక అభిషేకలు చేయించారు, శాలువా కప్పిస్వామివారి చిత్రపటాన్ని అందజేశారు, వీరి వెంట పాలకొల్లు తహసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తగ్గుముఖం పట్టిన హెచ్ఐవి, ఎయిడ్స్







**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము ప్రాంగణములో సహపంక్తి అల్పాహారము జిల్లా అధికారులకు, హెచ్.ఐ.వి భాధిత పిల్లలు, ట్రాన్స్ జెండర్లకు ఏర్పాటు చేశారు. కార్యక్రమములో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవా అధికారసంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్,జిల్లా లెప్రసీ,ఎయిడ్స్,టీబీ అధికారిఎమ్. నాగేశ్వర రావు,జిల్లా కోఆర్డినేటర్ నెహ్రు యువ కేంద్ర కిషోర్, పాజిటివ్ నెట్ వర్క్ ప్రెసిడెంట్ జె.శివ కృష్ణ ఇతర శాఖల సిబ్బంది,పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ బాధితులు ఎటువంటి వివక్షతకు గురికాకుండా భారత ప్రభుత్వం హెచ్.ఐ.వి,ఎయిడ్స్ 2017 చట్టం రూపొందించినదన్నారు.బాధితులు ఎటువంటి కుంగుబాటుకు పాటుకు గురికాకుండా ధైర్యంగా ఉండాలన్నారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ ,టీబీ అధికారి డా.ఎమ్.నాగేశ్వర రావు జిల్లా లో ఎయిడ్స్ నియంత్రణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రగతిని వివరించారు. జిల్లాలో ఎయిడ్స్ కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పెయింటింగ్, రంగోలి పోటీలలో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమములో పాల్గొన్న అందరితోనూ ప్రెసిడెంట్,ఆపిల్ నెట్వర్క్ జె.శివ కృష్ణ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ నివారణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమములో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.బాలాజీ తదితరులు ఎ.హరినాథ కుమార్,జిల్లా సూపర్ వైజర్, యస్. విజయలక్ష్మి జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ ఆరోహెడ్స్,లింకువర్కర్స్,వైఆర్జీకేర్, వి.హెచ్.ఎస్. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మొబైల్ ఐ.సి.టి.సి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి




**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భముగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి, ఐసిటిసి ఆధ్వర్యములో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ జె.లిటోర్న దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, గర్భవతిగా 3వ నెల, 6వ నెల 9వ నెలలో హెచ్ఐవి పరీక్షలు చేయించుకొని పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి హెల్త్ కౌన్సిలర్ జి.జేసు ప్రసాద్ బాబు మాట్లాడుతూ 1988 నుండి ప్రతి సంవత్సరం హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారికి సంఘీభావంగా డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్‌డేగా మనమందరం కలిపి జరుపుకుంటున్నా మన్నారు.

ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక్కసారియైన హెచ్ .ఐ.వి పరిక్ష చేయించుకోవడం మంచిదని, ప్రతి ఒక్కరు వివాహనికిముందు హెచ్ఐవి ఎయిడ్స్ రక్త పరీక్ష చేయించుకోవడం మంచిదన్నారు. గర్భవతిగా ఉన్నప్పుడు భర్తతో పాటు హెచ్.ఐ.వి రక్త పరిక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ జె.లిటోర్న దేవి, హెడ్ నర్స్ రాజేశ్వరి ,ఐసిటిసి ఎల్‌టి ఏసుపాదం, స్టాఫ్ నర్స్ చిట్టి స్వరాజ్యం, వరలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరం విచ్చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్‌శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను మర్యాద పూర్వకంగా కలిశారు. భీమవరం పాల్మాన్ నెస్ట్ లో మంత్రికి ఎమ్మెల్యే అంజిబాబు స్వాగతం పలికారు. భీమవరం నియోజవర్గ అభివృద్ధి విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే అంజిబాబు సత్కరించారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసానికి చేరుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, వబిలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణేశ్వరం జగనన్న కాలనీలో సదుపాయాలు కల్పించాలి : సిపిఎం




**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోనిలక్ష్మణేశ్వరం గ్రామం జగనన్న కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ ,త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం కాలనీలో స్థానిక వాసులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్దిరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం కాలనీ నిర్మాణం పూర్తయిందని అయితే ఇంతవరకు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల వర్షం నీరు, వాడకం నీరు కాలనీలోనే పేరుకుపోయి మురుకు కుంటలుగా మారాయి అన్నారు. దోమలు విపరీతంగా పెరగటం వల్ల కాలనీవాసులు అనారోగ్యాలకు లోనతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు బయటకు పోవడానికి నానా అవస్థలు పడవలసి వస్తుందని అన్నారు. పిల్లలు బడికి వెళ్ళడానికి చాలా అసౌకర్యంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం వస్తున్న కుళాయి నీరు కూడా కలుషితంగా ఉందని అన్నారు. కాలనీ సమస్యలు తక్షణం పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని పెద్దిరాజు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు ,పంచాయితీ మెంబరు ముల్లేటి నాగదేవి, దిగమర్తి బేబీ ,వీరవల్లి బాలకృష్ణ, నిల్ల వెంకటేశ్వరరావు, పెమ్మాడి వెంకటలక్ష్మి, దొంగ శివగంగ, కారుమంచి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా ప్రజల లో అవగాహన కొరకు సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల తరుపున కరపత్రాలను, రెడ్ రిబ్బన్‌ను అశోక్ నగర్, ఆర్. ఆర్ పేట, చాట పర్రు,పాత బస్టాండ్ తదితర ప్రదేశాలలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎయిడ్స్, హెచ్.ఐ.వి వ్యాధులు సంక్రమించే మార్గాలు,వ్యాధి లక్షణాలు, వ్యాధి గ్రస్థుల సంరక్షణ సోకకుండా ఉండే మార్గాలు తదితర విషయాలను సంక్షిప్తంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలయందు కరపత్రాలను, రెడ్ రిబ్బన్ అందజేసి అవగాహన కల్పించారు. అలాగే "నినాదాల పోటీను" "సరైన మార్గంలో వెళ్ళండి నా ఆరోగ్యం నా హక్కు" అనే నేపథ్యంలో నిర్వహించదంజరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ రెవ. ఫాదర్ జి మోజెస్, ఎడ్మినిస్ట్రేటర్ రెవ.పా. ఫెలిక్స్,ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్లీవరాజులు ఎంతగానోప్రోత్సాహించివిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాదంత వైద్య విభాగం హెచ్.ఓ.డి. డా.పావన సంధ్య, స్టాఫ్, హౌస్ సర్జన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి వర్మ తండ్రి సంతాప సభలో ప్రభుత్వ విప్ నాయకర్



**భీమవరం,నర్సాపురం,మేజర్‌న్యూస్:** భీమవరం పట్టణంలో ఆదివారం, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తండ్రి సూర్య నారాయణ రాజు సంతాప సభ నిర్వహించారు.ఈ సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్,నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయ కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ, సూర్య నారాయణ రాజు మృతి తీరని లోటని, సమాజానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, నర్సాపురం నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు బందెల రవీంద్ర, వలవలనాని, నిప్పులేటి తారకరామారావు,ఒడుగు ఏసుబాబు, బెల్లంకొండ నాయుడు,వట్టిప్రోలు సతీష్, పాల్గొన్నారు.

## వేములపాటిని కలిసిన జనసేన నేత పోలిశెట్టి



**విజయవాడ/నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ టౌన్ షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్‌ని నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టిశ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు జనసేన నాయకులున్నారు.

# టీ.నర్సాపురం మండల సమస్యలు పరిష్కరించాలి

- గ్రీన్ ఫీల్డ్ హైవేలో టీ.నరసాపురం వద్ద ఎగ్జిట్ ఇప్పించాలి
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు గ్రామస్తుల వినతి



**జీలుగుమిల్లి/టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టీ.నర్సాపురం మండల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారిలో టీ.నరసాపురం వద్ద ఎగ్జిట్ ఇప్పించటం, టీ నర్సాపురం మండలంలో హిందూ స్మశాన వాటికల అభివృద్ధికి నిధుల మంజూరు, రహదారుల మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా విజ్ఞప్తి చేశారు. టీ.నర్సాపురం మండల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ మండల నాయకులు అడపా నాగరాజు సహకారంతో పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజుకి ఆయన స్వగ్రామం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులో ఆదివారం ఉదయం నాయకులు, గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త యస్‌డి నాసర్‌పాషా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూర్యాపేట దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నిర్మాణం కోసం టీ.నర్సాపురం మండల ప్రజలు చాలా విలువైన తోటలను,పంట పొలాలను తక్కువ ధరలకు త్యాగం చేశారనివివరించారు. ఈ జాతీయ రహదారి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించారని,కారణం మాక్కూడాఈజాతీయ రహదారిపై ప్రయాణించే అవకాశం ఉంటుందని ఎంతగానో ఆశపడ్డారని.కానీ టీ.నర్సాపురం వద్ద ఎగ్జిట్ లేదని గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి అధికారులు తేల్చి చెప్పడంతో చూసి మురవ చెప్పుకుని ఏడవ అన్న చందాన టీ నర్సాపురం మండల ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఎగ్జిట్ ఇవ్వని కారణంగా అటు హైదరాబాద్ ప్రయాణం ఇటు విశాఖపట్నం ప్రయాణం కానీ ఇబ్బంది పడే అవకాశం ఉందనీ. టీ నర్సాపురం మండలం నుండి హైదరాబాద్ కు రాకపోకలు ఎక్కువగానే ఉంటాయని.ఈవిషయమై ఇప్పటికేటీ నర్సాపురం గ్రామస్తులుగా ఏలూరుఎంపీ పుట్టామహేష్ యాదవ్‌కి,నేషనల్ హైవే ఆఫ్ ఇండియా అథారిటీకి ఖమ్మంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ కర్నే దివ్యకి వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. ఈ విషయమై మా వంతు కర్తవ్యంగా అనేక ప్రయత్నాలు చేస్తున్నామని,ఈ నియోజకవర్గ శాసనసభ్యులుగా గ్రీన్ ఫీల్డ్ హైవేలో టీ నర్సాపురం వద్ద ఎగ్జిట్ లేదా లూప్ లైన్ కోసం ప్రయత్నాలు చేయాలని ఎమ్మెల్యే అని కోరారు.అలాగే టీ నర్సాపురం మండలంలో హిందూ స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ వైకుంఠధామం స్థాయిలో బోరు, షెడ్లు, విద్యుదీకరణ, ఇతర అభివృద్ధి పనులుకు నిధులు మంజూరు చేయించాలని నాజర్ పాషా కోరారు.

బండి రేవు, మెట్టగూడెం,అమ్మ చెరువు,తూర్పు మాదిగ గూడెం గండిగూడెం స్మశాన వాటికల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేని విజ్ఞప్తి చేసామన్నారు. ఇక టీ నర్సాపురం మండల ప్రజల దీర్ఘ కాలిక సమస్యగా ఉన్న చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారి రోడ్డు వెడల్పుతోపాటురోడ్డుబాగు చేయించాలని. బంధంచర్ల, గండిగూడెం, మక్కినవారి గూడెం, జీలుగుమిల్లి, మండల పరిధిలోని ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ప్రజల కష్టాలు తీర్చాలని కోరినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. జనసేన మండల నాయకులు అడపా నాగరాజు సమన్వయకర్తగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో నర్సాపురం జనసేన పార్టీ నాయకులు పాలేటి సత్తిబాబు, టిడిపి నాయకులు పెద్దిన సురేష్ చౌదరి, గ్రామస్తులు కటకం వెంకటేశ్వరరావు (కొండ)పాల్గొన్నారు.

# నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం నుండి మండల, డివిజనల్,మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కె, ఐ.ఏ.ఎస్.,ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు ఈవిషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు.

ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్,మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఎయిడ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలి




**ఏలూరు,మేజర్ న్యూస్:** గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఎయిడ్స్ డే సందర్భముగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ నిర్మూలన, ఏ.ఆర్.టి.చికిత్స పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ఎం.ఎస్. రాజు, డెర్మటాలజీ ప్రొఫెసర్ డా.రఘువీర్ త్యాగి,ఏ.ఆర్.టి.మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ జె.బి.ఫ్లోరెన్స్, డాక్టర్ కే.జగదీశ్వరరావు హజారయ్యారు.ఈ సందర్భముగా సూపరింటెండెంట్ డా.ఎం.ఎస్.రాజు మాట్లా డుతూ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ లేని సమాజం కోసం తీసుకుంటున్న చర్యలు, పరీక్షలు, ఏ.ఆర్.టి అందిచబడుతున్నాయని అన్నారు. కావున వీటిని హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిని గురించి చింత పడకుండా వైద్యుల సలహా మేరకు సేవలు వినియోగి ంచుకోవాలని కోరారు. ఏ.ఆర్.టి చికిత్స తీసుకుంటున్న వారికీ ఉచితంగా సి.డి4.,వైరల్ లోడ్ పరీక్షలు చేయటం జరుగుతుందని తెలియచేసారు. అనంతరం హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహనా నిమిత్తం ర్యాలీని నిర్వహించారు. అనంతరం హెచ్.ఐ.విఎయిడ్స్ నిర్ములన పై సమాజములో భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమములో గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల విద్యార్థినీలు,వైద్య సిబ్బంది, ఐసిటిసి, ఏ.ఆర్.టి, డిఎస్ఆర్ సి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది జి వీరభద్రరావు, సుధా రాణి,సునీత, బాబా, రమణారావు, నిర్మల,జయలక్ష్మి,శోభా రాణి,డేటా మేనేజర్స్ సి. హెచ్.శామ్యూల్, వి.హరి బాబు, కౌన్సిలర్స్ హర్ష వర్ధన్, మేరీ జాన్ ప్రసాద్, స్టాఫ్ నర్స్ సుధా దేవి, కేర్ కోఆర్డినేటర్ రవితేజ ల్యాబ్ టెక్నిషన్స్ అశ్విని కుమార్, ఐ.రాఘవేంద్రరావు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడిటర్ రామరాజు అంత్యక్రియల్లో పాడెమోసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గౌరవ అధ్యక్షులు, ప్రముఖఆడిటర్ కలిదిండి రామరాజు మృతి పట్ల మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రామరాజు మృతి సమాచారం తెలియగానే ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయం ను సందర్శించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రామరాజు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. రామరాజు అంత్యక్రియల్లో పాడిని స్వయంగా మంత్రి రామానాయుడు మోసారు.రాజోలు మండలం సోంపల్లివద్ద జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలోనూ మంత్రి పాల్గొన్నారు. రామరాజుతో తనకున్న అనుబంధాన్ని తలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత యువతి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు ఆర్ఆర్ పేటలోని ప్రముఖ వస్త్ర దుకాణం వెనుక వీధిలో అద్దెకు ఉంటున్న వివాహిత యువతి ఆదివారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడింది. కాలి ప్రియాంక (25) అనే వంగాయ గూడెంకు చెందిన యువతికి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మత్తు విభాగంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ అనే వ్యక్తితో వివాహం అయింది. అయితే ఏ కారణం చేతనో ఆమె ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. టూ టౌన్ సీఐ రమణ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## సాటి మనిషికి సాయపడితే దేవుడుతో సమానంగా కొలుస్తారు





**ఏలూరు,మేజర్ న్యూస్:** సాటి మనిషికి సాయపడితే ప్రతి ఒక్కరూ దేవుడుతో సమానంగా కొలుస్తారని ఎమ్మెల్యే బడేటి చంటి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం నాయకులు నెరుసు సుబ్బయ్య యాదవ్ తండ్రి నెరుసు రామారావు యాదవ్ 9వ వర్ధంతి స్థానిక పత్తే బాధ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. రామారావు యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని సూచించారు. రామారావు యాదవ్ చేసిన సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నక్క సూర్య చందర్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బొద్దానీ శ్రీనివాస్,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.